క్లుప్తంగా

విద్యార్థులకు జామెట్రీ బాక్సులు

అన్నవరం(జగ్గయ్యపేట): గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెనుగంచిప్రోలుకు చెందిన కొమరగిరి పద్మావతి మంగళవారం జామెట్రీ బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు గోవిందస్, శ్రీదేవి, విజయలక్ష్మి, వెంకట్రావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత



జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట పట్టణం నుంచి 8 కి.మీ పరిధిలో ఉన్న తిరుమలగిరి గ్రామంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12 శాతం హెచ్ఆర్ఏ వర్తింపజేయాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్), జగ్గయ్యపేట మండల శాఖ పక్షాన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభానును ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు ఎం.కృష్ణయ్య,జిల్లా కార్యదర్శి జె.సుధానంద్, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జి.పల్లవి, జి.ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై విద్యార్థులకు అవగాహన



నందిగామ: హెచ్ఐవీపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని కృష్ణ వెన్నెల మహిళా సొసైటీ ప్రాజెక్ట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ షీబా అన్నారు. ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవి అంటే ఏమిటి, ఎలా సంక్రమిస్తుంది, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర



కొణకంచి(పెనుగంచిప్రోలు): కొణకంచిలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. తొలుత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి విశ్వకర్మ తదితర పథకాలను అధికారులు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోనెల దేవి, వైస్ ఎంపీపీ కనగాల శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీహర్ష సాయి, ఏఓ సిద్ధారెడ్డి, గ్రామ కార్యదర్శి సీహెచ్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్ విద్యార్థికి అభినందన



ముండ్లపాడు(పెనుగంచిప్రోలు): స్థానిక జెడ్పీ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థి సీహెచ్ హరికృష్ణ అండర్–17 కబడ్డీ కృష్ణా జట్టు తరఫున ఎంపికై ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మంగళవారం పాఠశాల ఆవరణలో హెచ్ఎం జీవీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో అభినందించారు. హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి 26 వరకు చిత్తూరు జిల్లాలో 67వ ఏపీ ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయన్నారు. వీటిలో హరికృష్ణ పాల్గొనడంతో పాటు జట్టు ద్వితీయ స్థానం సాధించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిర్చి తోటల పరిశీలన

వత్సవాయి: మిరపలో కాయకుళ్లపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాఖాధికారి టి.వర్ధినీకుమారి తెలిపారు. తాళ్లూరు, మాచినేనిపాలెం, కాకరవాయి, ముచ్చింతాల, ముళ్లపాడు గ్రామాల్లో మంగళవారం మిర్చి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లతామరపురుగు నివారణకు బెనీవియా, పోలీస్, కాయకుళ్లకు నేటివో, అమిస్టార్, రసం పీల్చే పురుగుకు ట్రేసర్, ఫైడ్, ఒబెరాన్, తెల్లదోమ నివారణకు రైతుభరోసా కేంద్రాల్లో అందించే పుసుపు, నీలిరంగు అట్టలను ఏర్పాటుచేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం మిర్చి తోటలు కాపుదశలో ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోజు పంటను పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి సేవలు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



నందిగామలో పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



చౌటపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: విత్తనం నుంచి పంట అమ్మకం వరకు రైతులకు గ్రామ స్థాయిలోనే సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పట్టణంలో మూడు, నాలుగు వార్డుల పరిధిలోని రెండో సచివాలయంలో మంగళవారం రాత్రి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతు సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వ తీరును ప్రస్తుత పాలకులు పని తీరును బేరీజు వేసుకోవాలని.. జగన్మోహన్‌రెడ్డి పాలనలో మంచి జరిగింది అని భావిస్తేనే తమకు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, కౌన్సిల్ సభ్యులు షేక్ ఖాలిక్, మారం అమరయ్య, వార్డు కన్వీనర్లు పాల్గొన్నారు.

చందాపురంలో..

మండలంలోని చందాపురం గ్రామంలో మంగళవారం రాత్రి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఎమ్మెల్యే జగన్‌మోహనరావు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిరుమామిళ్ల చందన, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చందర్లపాడులో..

చందర్లపాడులో మంగళవారం రాత్రి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే జగన్మోహనరావు పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముక్కపాటి నరసింహారావు, సర్పంచ్ కస్తాల పున్నమ్మ, ఎంపీపీ గుడేటి నాగమల్లీశ్వరి, నాయకులు శాకమూరు వెంకట కుమారి, వైఎస్ఎన్ ప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంత మేలు చేశారో వివరంగా చెప్పడానికే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ అన్నారు. మంగళవారం సాయంత్రం 7వ సచివాలయం పరిధి(15,18 వార్డులు)లో గోరింటాకు స్కూలు వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఆదేశానుసారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, పార్టీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు ప్రారంభించారు. 7వ సచివాలయం పరిధిలోని 15, 18 వార్డులకు సంబంధించి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును వారు ఆవిష్కరించారు. సచివాలయం వద్ద కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసి సభా కార్యక్రమంలో వారు నాలుగున్నరేళ్ల సంక్షేమ పాలనలో సచివాలయం పరిధిలోని 15,18 వ వార్డుల ప్రజలకు అక్షరాల రూ 22 .77 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు మునిని రాజ్యలక్ష్మి, సచివాలయ కన్వీనర్లు జాన్‌బాషా, రంగిశెట్టి శ్రీరంగమ్మ, ఏఎంసీ డైరెక్టర్ గోలి రామేశ్వరి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మునిహేరా, వార్డు నాయకులు దుడకా పుల్లారావు, గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొణకంచి(పెనుగంచిప్రోలు): మండలంలోని కొణకంచి గ్రామంలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మహానేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి పూలమాల వేసి నివాళులర్పించారు.

సచివాలయ పరిధిలో ప్రజలకు జగనన్న పాలనలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోనెల దేవి, వైస్ ఎంపీపీ కనగాల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, మైనింగ్ కార్పొరేషన్ డైరక్టర్ బత్తుల రామారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ తదితరులు పాల్గొన్నారు.

అనుమంచిపల్లి(జగ్గయ్యపేట): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని సచివాలయ మండల కన్వీనర్ సయ్యద్ షాబుద్దిన్ పేర్కొన్నారు. గ్రామంలోని సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. సచివాలయ ఆవరణలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పానుగంటి త్రివేణి, మాజీ ఎంపీపీ మాతంగి వెంకటేశ్వర్లు, నాయకులు బజారు సాయి, పాతకోటి ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: మండలంలో ఈ నెల 28 నుంచి డిసెంబర్ 5 వరకు వై ఏపీ నీడ్స్ జగన్ జరుగుతాయని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న కొణకంచి, 29న లింగగూడెం, 30న ముండ్లపాడు, డిసెంబర్ 1న నవాబుపేట, 4న పెనుగంచిప్రోలు–3, 5న అనిగండ్లపాడు–2 సచివాలయ పరిధిలో నిర్వహిస్తారని పేర్కొన్నారు.

బంగారు భవితకే సంక్షేమం

చౌటపల్లి(వీరులపాడు): రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. మండలంలోని చౌటపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ ఆయా సంక్షేమ పథకాల ద్వారా రూ. 4.05 లక్షల కోట్లను డీబీటీ, నాన్ డీబీటీ పద్ధతిలో ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ పథకాల ద్వారా అందించిన నగదు ప్రజల జీవన ప్రమాణాల పెంపుపై ముఖ్యమంత్రి పెట్టిన పెట్టుబడి అని మానవ వనరుల అభివృద్ధికి మించింది ఏదీ లేదన్నారు.

మమ్మల్ని గెలిపిస్తే మంచి చేస్తామని చెప్పే ముఖ్యమంత్రులను చూసుంటారు కానీ మీకు మంచి జరిగిందని భావిస్తేనే రానున్న ఎన్నికల్లో మద్దతు పలకాలని చెబుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ పథకాలు పొందడానికి గత ప్రభుత్వాల హయాంలో అర్హత ఉన్నా ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చిందని కానీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఇళ్ల ముంగిటకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, సర్పంచ్ పల్లెపోగు పుల్లయ్య, ఉప సర్పంచ్ కోట సంగయ్య, ఎంపీటీసీ సభ్యురాలు పల్లెపోగు మార్తమ్మ, పీఏసీఎస్ చైర్మన్ కోట రామారావు, సాయిబాబు పాల్గొన్నారు.



పేటలో గోరింటాకు స్కూలు వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు



పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ నాగమణి, సర్పంచ్ దేవి, తదితరులు



గండేపల్లిలో .. ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

గండేపల్లి(కంచికచర్ల): గండేపల్లిలో నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని కీసర నుంచి గండేపల్లి, నందలూరు, తాటిగుమ్మి, గోకరాజుపల్లి వరకు తారు రోడ్డు వేసేందుకు రూ. 1.20కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని వాటితో త్వరలో పనులు జరుగుతాయని ఎమ్మెల్సీ అన్నారు. కార్యక్రమంలో సర్పంచి బొక్కా రవికుమార్, జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యురాలు పిల్లి భాగ్యలక్ష్మి, వైఎస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నన్నపనేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంతోషం

గడప గడపలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



నందిగామ 20వ వార్డులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రతి ఇంటా సంతోషాలను నింపారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పట్టణంలోని 20వ వార్డు పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సంక్షేమ పథకాలు అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను అందజేశారు. జగన్‌మోహనరావుకు ప్రజలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అని గత ప్రభుత్వ పాలకుల మాదిరిగా ప్రచారం చేసి చేతులు దులుపుకోకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఇళ్ల ముంగిటకు పాలనను తీసుకువచ్చి చూపించారన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు పొందాలంటే అధికార పార్టీ నాయకుల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వలంటీర్లే ప్రజల ఇళ్ల ముంగిటకు వచ్చి అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి ప్రజా మన్నన పొందుతున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలిచి పూర్తి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కన్వీనర్ కత్రి రవీంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, నాయకులు పాములపాటి రమేష్, మందా మరియమ్మ, షేక్ జాఫర్, చాపల మల్లికార్జునరావు, కమీషనర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, పలువురు నాయకులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందు తాగి వ్యక్తి మృతి

నందిగామ: పురుగుమందు తాగి వ్యక్తి మరణించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణ బలిజనగర్ కు చెందిన షేక్ మస్తాన్ (55) కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం పురుగుల మందు తాగాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పెట్టుబడులతో ఆర్థిక శక్తి

జూపూడి(ఇబ్రహీంపట్నం): నిమ్రా కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌పై వెబ్‌నార్‌లో జాతీయ సదస్సు మంగళవారం జరిగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఐపీపీ ట్రైనర్ రఘుశంకర్ నేటి యువతరం యుక్త వయస్సులో క్యాపిటల్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా భవిష్యత్‌లో కలిగే ప్రయోజనాలు వివరించారు. యుక్త వయస్సులో పెట్టుబడులు పెట్టడంతో ఆర్థిక శక్తి సామర్థ్యాలు పెంచుకోవచ్చన్నారు. నిమ్రా విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ తమ్మినేని నారాయణమూర్తి వెబ్‌నార్‌కు అధ్యక్షత వహించారు.

బ్రిడ్జి పునర్నిర్మాణానికి శంకుస్థాపన



బ్రిడ్జి శంకుస్థాపనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర తదితరులు

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని పాలేటి తీరాన ఉన్న మఠం శివాలయానికి వెళ్లే దారిలో చిన్నేటిపై చిన్న ఇరుకు బ్రిడ్జి స్థానంలో విశాలంగా బ్రిడ్జి పునర్నిర్మిస్తున్నట్లు రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. చైర్మన్ మాట్లాడుతూ మఠం శివాలయంతో పాటు హిందూ శ్మశానవాటికకు, పాలేరు నదికి వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జి చిన్నగా, ఇరుకుగా ఉండి శిథిలావస్థకు చేరిందన్నారు. పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడటంతో రూ.30 లక్షల అంచనాతో నూతన బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు సాధుపాటి రాజు, గొట్టె నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి




వృద్ధులకు రగ్గులు అందజేస్తున్న సబ్ ట్రెజరరీ అధికారి కృష్ణారావు, సానె తదితరులు

కంచికచర్ల: విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సంఘ అధ్యక్షుడు సానె రామ్మోహనరావు తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో మంగళవారం సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రభుత్వం 2023 జూలై నెల నుంచి మంజూరైన డీఆర్‌లో నవంబర్ నెల 3.64 పర్సంటేజ్‌ను కలిపి చెల్లిస్తారని తెలిపారు. ఇన్‌కంట్యాక్స్ కూడా ఈ నెల నుంచి కటింగ్ చేస్తారని చెప్పారు. అనంతరం శీతాకాలం దృష్ట్యా సబ్ ట్రెజరరీ అధికారి ఎం.కృష్ణారావు 70 మంది వృద్ధులకు రగ్గులు పంపిణీచేశారు. విజయవాడకు చెందిన మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వైద్యులతో సంఘ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో 45మందికి వైద్య పరీక్షలు చేశారని, దుహిత దంత ఆసుపత్రి వైద్యులు 36మందికి దంత పరీక్షలు చేశారన్నారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ముండ్లపాటి పోతరాజు, ట్రెజరర్ చలసాని నాగేశ్వరరావు, పెద్దిసీడి కోటేశ్వరరావు, చాపలమడుగు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి

జ్యోతీరావు పూలే వర్ధంతి



నందిగామలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: మహాత్మా జ్యోతీరావుపూలే ఆశయసాధనకు కృషి చేద్దామని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ స్థానిక కార్యాలయంలో మంగళవారం పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్‌మోహనరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిని పూలేను కొనియాడారు. పూలే మాదిరిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కూడా కులమతాలకు అతీతంగా వివక్ష లేని పాలనను అందించి అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడయ్యారని తెలిపారు. మహానేత చూపిన మార్గంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సైతం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని జగన్‌మోహనరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, పాములపాటి రమేష్, పారుపల్లి హరిబాబు, బండారు వెంకట్రావ్, మందా మరియమ్మ, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అర్బన్: పూలే ఆశయ సాధనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా జ్యోతీరావు పూలే 133వ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. పట్టణంలోని విజయవాడ రోడ్డులో ఉన్న జ్యోతీరావు పూలే విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పలువురు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాఘవేంద్ర మాట్లాడుతూ పూలే ఆశయాలను నిజం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అణగారిన కులాల అభ్యున్నతికి పాటు పడుతున్నారని, ఆ దిశగా 153 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి దేశ చరిత్రలో అభినవ పూలేగా నిలిచాడన్నారు. విద్యావిప్లవానికి నాంది పలికిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు కాశి కిషోర్, పార్టీ ఎస్టీ, కార్మిక విభాగాల అధ్యక్షులు బద్దూ నాయక్, గోగుల వెంకయ్య, బీసీ సంఘ నేత పెనుమల్లి చంద్రమౌళి, వడేఘర్ ప్రకాష్ పాల్గొన్నారు.

స్థానిక కమల సెంటర్‌లోని పూలే విగ్రహానికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొదమల ప్రభుదాసు, బీఎస్పీ నేతలు నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు అన్నెపాగ పవన్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: జ్యోతిరావుపూలే సామాజిక సంస్కర్త అని సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అన్నారు. పూలే వర్ధంతి కార్యక్రమం మంగళవారం స్థానిక సచివాలయ ఆవరణలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.శ్యామ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ పద్మకుమారి, తదితరులు



కంచికచర్ల గ్రంథాలయంలో పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైఎస్సార్ సీపీ నేతలు

ప్రారంభోత్సవాలకు సిద్ధం



వత్సవాయిలోని సచివాలయ భవనం



వైఎస్సార్ విలేజ్‌క్లినిక్



మక్కపేట సచివాలయం

వత్సవాయి: గ్రామస్థాయిలో పేదల ముంగిటకే పాలనను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మానసపుత్రికైన సచివాలయ భవనాలు మండలంలో ప్రారంభోత్సవాలకు సిద్ధమయ్యాయి. వత్సవాయిలో పోలీస్‌స్టేషన్ పక్కన నిర్మించిన సచివాలయ భవనం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనం ముస్తాబయ్యాయి. మక్కపేటలో సచివాలయం భవనం పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉంది. సచివాలయ భవనాలు రూ.40 లక్షలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలు రూ 17.50 లక్షలు, వైఎస్సార్ రైతుభరోసా భవనాలు రూ 21.80 లక్షల నిధులతో నిర్మిస్తున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ సుందరరామయ్య తెలిపారు. వారం రోజుల్లో ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను చేతుల మీదుగా వీటి ప్రారంభోత్సవాలు జరుగుతాయని చెప్పారు.

డేటా స్ట్రక్చర్స్‌పై శిక్షణ

మైలవరం: ఆధునిక ప్రపంచంలో డేటా స్ట్రక్చర్స్ అండ్ ఆల్గోరిథమ్స్ ప్రాజక్టుల అభివృద్ధి చేయడంలో ఉపయోగపడతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగంలో డేటా స్ట్రక్చర్స్ అండ్ ఆల్గోరిథమ్స్ పై శిక్షణ కార్యక్రమం మంగళవారం జరిగింది. సీఎస్ఈ విభాగాధిపతి వీరయ్య,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.